భాగ్యరెడ్డి వర్మకు ఘన నివాళి

కలెక్టరేట్‌లో భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, మే 22 : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఎస్పీ కార్యాలయంలో గురువారం డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేశ్‌చంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ చేసిన సామాజిక కార్యక్రమాలు, ఆది హిందూ ఉద్యమాన్ని ప్రారంభించి అణగారిన వర్గాల హక్కులు, గుర్తింపుల కోసం పోరాటం సాగించారని, గాంధీతో కూడా సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు మదన్‌లాల్, యాకూబ్ రెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేశ్ చంద్ర

వైభవంగా బోనాల పండుగ

పర్మళ్ల గ్రామంలో బోనాలను ఊరేగిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

లింగంపేట, మే 22 : మండలంలోని పర్మళ్ల గ్రామంలో గురువారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఆలయం నిర్మాణం చేపట్టారు. ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నాలుగు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు బోనాల పండుగ నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలను డప్పు వాయిద్యాల చప్పుళ్లతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆయలం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు చల్లంగా ఉండేలా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలి

బీబీపేట్, మే 22 : అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి మాల్లికార్జున్ బాబు, ఆర్డీవో వీణతో కలిసి ఆయన దోమకొండలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, బీబీపేట మండలంలోని యాడారం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొనుగోళ్లు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మాజీ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, తహసీల్దార్లు సంజయ్‌రావు, సత్యనారాయణ, సొసైటీ సీఈవోలు నర్సాగౌడ్, బాల్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి

కామారెడ్డి, మే 22 : ఉద్యోగోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయని ఎస్పీ రాజేశ్‌చంద్ర అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్సై నుంచి ఎస్సైలుగా ఉద్యోగోన్నతి పొందిన 11 పోలీసులను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వహించాలని, గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు మదన్‌లాల్, యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

కామారెడ్డి, మే 22 : జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద సిబ్బందికి జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్ అగ్ని ప్రమాదాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంట గది సిలిండర్ లీకేజీ ప్రమాదాలను తినే సోడాతో ఆర్పివేయవచ్చని సూచించారు. పిడుగుపాటు సమయంలో పాటించాల్సిన మెళకువలు నేర్పించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు డీఈ రమాదేవి, ఏఈ తురబ్, డీఏవో సంతోషి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే చేర్పించాలి

కామారెడ్డి, మే 22 : జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే చేర్పించాలని డీఈవో రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని నారాయ ణ స్కూల్, వీఐపీ యూనివర్సల్, ప్రెసిడెన్షియల్, ఆరం భ, శ్లోకా, ఛాంపియన్ రోజ్ ఉడ్ స్కూళ్లు గుర్తింపు లేకుండా అడ్మిషన్స్ కోసం ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో సంబంధిత మండల విద్యాశాఖాధికారిని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్ర మే అడ్మిషన్ తీసుకోవాలని తెలిపారు. విద్యాధికారులను సంప్రదించ కుండా ఇష్టానుసారంగా గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి నట్లైతే తరువాత జరిగే పరిణామాలకు తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కరపత్రాలను అందజేత

నస్రుల్లాబాద్, మే 22 : విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలని బాన్సువాడ బాలికల కళాశాల లెక్చరర్లు ప్రజలను కోరారు. గురువారం నస్రుల్లాబాద్‌లో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివితే బీటెక్ ఫ్రీగా చదవవచ్చని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు వైష్ణవి, శైలజ, రీతూ, అబ్దుల్ సమీ తదితరులు ఉన్నారు.

డెస్క్ వర్క్ త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

లింగంపేట, మే 22 : భూభారతి డెస్క్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. లింగంపేట మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో చేపడుతున్న డెస్క్ వర్క్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల్లో 4,225 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో నుంచి 4,100 దరఖాస్తులు గ్రామ స్థాయిలో విచారణ చేపట్టినట్లు వివరించారు. మిగిలిన దరఖాస్తులు సైతం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కార్యాలయంలో నిర్వహిస్తున్న డెస్క్ వర్క్ పనులు సైతం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ సురేశ్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వివాహిత అదృశ్యం

లింగంపేట, మే 22 : మండలంలోని పర్మళ్ల తండాకు చెందిన బదావత్ వసంత అనే వివాహిత అదృశ్యమైనట్లు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. తాడ్వాయి మండలం గుండారం పంచాయతీ పరిధిలోని హత్‌గుండు తండాకు చెందిన వసంత గత మంగళవారం ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. వసంత కోసం గాలించిన ఆచూకీ లభించలేదు. భర్త ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సాంబార్‌లో పడి చిన్నారికి గాయాలు

లింగంపేట, మే 22 : లింగంపేట మండలం కొండాపూర్ తండాకు చెందిన మధుర సాత్విక్(2) సాంబార్‌లో పడడంతో తీవ్ర గాయాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గాంధారి మండలం గౌరారం తండాలో వివాహ వేడుకలకు సాత్విక్ తల్లిదండ్రులు రాజ్‌కుమార్, లలిత వెళ్లారు. సాయంత్రం పూట ఆడుకుంటు వెళ్లి సాంబార్‌లో పడ్డట్లు తెలిపారు. బాలుడు సాంబార్ పడిన విషయాన్ని గుర్తించిన బంధువులు, కుటుంబ సభ్యులు హూటాహుటిన సాత్విక్‌ను చికిత్స నిమిత్తం నిజామాబాద్ పట్టణంలోని ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలి

మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త నవీన్

కామారెడ్డి, మే 22 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్‌లో యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో 'రైతు ముంగి ట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త నవీన్ మాట్లాడు తూ.. పంటల మార్పిడి లైసెన్స్ కలిగిన ఫెర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. వానాకాలంలో వివిధ పంటల సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, ఎంఏవో పవన్‌కుమార్, ఏఈవో తేజస్విని, శాస్త్రవేత్తలు రేవంత్, హర్టికల్చర్ ఆఫీసర్ సంతోషి, అశోక్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, సుగు ణ, రైతులు రాంరెడ్డి, ఆంజనేయులు, బాపురెడ్డి, రాంరెడ్డి, రాజేందర్, లింగం, నర్సారెడ్డి, రాజిరెడ్డి, గోపాల్, జయక ర్, రాజు, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

26న జిల్లా స్థాయి జావలిన్‌లో సెలక్షన్స్

కామారెడ్డి, మే 22 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన ఇందిరాగాంధీ స్టేడియంలో ఉదయం 8 గంటలకు జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ (అండర్-8, 10, 12) సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 60, 200, 300, 600 మీటర్లు లాంగ్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, కిడ్స్ జావలిన్, షాట్‌పుట్ అంశాల్లో సెలక్షన్స్ ఉంటాయని తెలిపారు. వయస్సు ధ్రువీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బీఆర్ఎస్ పార్టీ నాయకుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్

లింగంపేట(తాడ్వాయి), మే 22 : తాడ్వాయికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏనుగు రాఘవ రెడ్డిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం పరామర్శించారు. రాఘవ రెడ్డి మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింహులు, రమేశ్ రావు తదితరులు ఉన్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు పరిశీలన

నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ వెంకటకృష్ణ

నిజాంసాగర్, మే 22 : నిజాంసాగర్ ప్రాజెక్టును ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ వెంకటకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా ప్రాజెక్టును పరిశీలించినట్లు తెలిపారు. ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటి మట్టం 17.802 టీఎంసీలకుగాను ప్రస్తుతానికి 5.474 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్, ఎస్ఈ రాజశేఖర్, ఈఈ సులేమాన్, క్వాలిటీ కంట్రోల్ డీఈఈ దత్తాత్రేయ, ఏఈ శివకుమార్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

బాన్సువాడ, మే 22 : బీర్కూర్ మంజీరా పరీవాహక ప్రాంతంలో చేపట్టిన చెక్ డ్యాం నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని క్వాలిటీ కంట్రోల్ సీఈ వెంకటకృష్ణ సూచించారు. బీర్కూర్ మంజీరా వద్ద చెక్ డ్యాం నిర్మాణ పనులను ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. పనులు త్వరగా చేపట్టాలని జిల్లా ఇరిగేషన్ ఎసీఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఇరిగేషన్ ఎస్ఈ రాజశేఖర్, డీఈఈలు భూమారెడ్డి, దత్తాత్రి, డీఈ జగదీశ్, ఏఈ గజేందర్ తదితరులు ఉన్నారు.

హుండీ తాళం పగులగొట్టి డబ్బులు చోరీ

బీబీపేట్(దోమకొండ), మే 22 : దోమకొండలోని బ్రహ్మంగారి గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి హుండీని పగులగొట్టి డబ్బులు చోరీ చేసినట్లు ఎస్సై స్రవంతి గురువారం తెలిపారు. హుండీని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులో ఉన్న డబ్బులను దొంగలించుకొని పారిపోయారు. బ్రహ్మంగారి ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కంది రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు

ఎల్లారెడ్డి రూరల్/నాగిరెడ్డిపేట, మే 22 : విద్యార్థులకు సులువుగా గణితం, పరిసరాల విజ్ఞానం అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించడంపై ఎల్లారెడ్డి పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం ఆర్పీలు శిక్షణ ఇచ్చారు. కోర్సు డైరెక్టర్, ఎంఈవో రాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు అర్థం చేయడమే లక్ష్యంగా పలు విషయాలపై శిబిరంలో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఆర్పీలు నాగం నాగరాజు, దాసీరాం, నాగరాజు, శివకుమార్, గోవర్ధన్, బాబూరావు, రేణుక, సీఆర్పీలు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేటలోని ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు శిక్షణ తరగతులలో గురువారం పలు సబ్జెక్టులపై డీఆర్‌పీలు అశోక్, కిష్టయ్య, రామచంద్రం, హరీశ్, అనిల్ శిక్షణ ఇచ్చారు. శిక్షణలో సీఆర్‌పీలు రాజు, ఆయా పాఠశాలల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, ఎస్‌జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి రూరల్, మే 22 : నాగిరెడ్డిపేటలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో.. తొలి రోజు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ విష్ణు తెలిపారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన చెప్పారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రాల సీఎస్‌లు నిజాముద్దీన్, లక్ష్మణ్‌సింగ్ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షకు 59 మందికిగాను 56 మంది హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సర తెలుగు పరీక్షకు 12 మందికిగాను ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్‌గా నర్సింహరాజు, ఫ్లయింగ్ స్క్వాడ్‌గా శివకుమార్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీచేశారు. మోడల్‌స్కూల్ పరీక్ష కేంద్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షకు 48 మందికిగాను ముగ్గురు గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సర తెలుగు పరీక్షకు ఏడు గురికిగాను ఆరుగురు హాజరైనట్లు పరీక్షల సీఎస్ లక్ష్మణ్‌సింగ్ తెలిపారు.

'పబి'లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విమానయానం

భిక్కనూరు, మే 22: పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ -సుశీల(కెమెస్ట్రీ లెక్చరర్) దంపతులు ప్రోత్సాహం అందించారు. వారికి విమానం ఎక్కే అవకాశం కల్పించారు. భిక్కనూర్, జంగంపల్లి జడ్పీ పాఠశాల నుంచి ఆరు విద్యార్థులను 'బీ టు బీ' కార్యక్రమం ద్వారా బెంగళూరుకు విమానంలో తీసుకెళ్లారు. విశ్వేశ్వరయ్య విజ్ఞాన కేంద్రంతోపాటు ముఖ్యమైన ప్రదేశాలను చూపించారు. కార్యక్రమంలో విద్యార్థులు సహస్ర, స్పందన, వంశిక, నోసేన్, మహేశ్ ఉన్నారు.

దంచికొట్టిన వాన

కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

జలకళను సంతరించుకున్న కొల్లూరు వాగు

పోచారం పాఠశాలలో మూడు ఫీట్ల లోతులో నిలిచి ఉన్న వర్షపు నీరు

నాగిరెడ్డిపేట శివారులో భూమిలో నిలిచిన వర్షపు నీరు

కామారెడ్డి/బాన్సువాడ రూరల్/లింగంపేట/నాగిరెడ్డిపేట, మే 22 : జిల్లా వ్యాప్తంగా రెండు, మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రంలో కురుస్తున్న అకాల వర్షానికి పలు కాలనీల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి పట్టణంలోని బస్టాండ్ వద్ద వర్షపు నీరు చేరడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. విద్యానగర్, అశోక్‌నగర్, అయ్యప్పనగర్, బతుకమ్మ కుంట, తదితర కాలనీల్లో ఇండ్లల్లోకి వర్షపు నీరు చేరింది. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసుకున్న వడ్లు తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎండకు ఎండి వానకు తడిసి వడ్లు రంగు మారడంతో అమ్ముకోవడానికి వీలు లేకుండా పోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. బాన్సువాడ మండలంలో బుధవారం మధ్యాహ్న నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో బాన్సువాడ పట్టణంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. భారీ వర్షం కురవడంతో మండలంలోని కొల్లూరు వాగుకు వరద వచ్చి జలకళను సంతరించుకుంది. బోర్లం, ఇబ్రహీంపేట్, తిర్మలాపూర్, కోనాపూర్, హన్మాజీపేట్ తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై గురువారం సైతం వర్షం కురిసింది. వానాకాలంలో పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. గురువారం బాన్సువాడ వార సంత కావడంతో కురిసన వర్షంతో వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం 53.6 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. తాడ్వాయి మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసినట్లు గ్రామస్తులు తెలిపారు. తాడ్వాయితోపాటు మండలంలోని ఎర్రపహాడ్, కృష్ణాజీవాడి, ఎండ్రియాల్, దేవాయిపల్లి తదితర గ్రామాల్లో వర్షం కురిసినట్లు తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో కుంటలు, బీడు భూములు వర్షపు నీటితో జలకళ సంతరించుకున్నాయి. చిన్నచిన్న కుంటలు, వ్యవసాయ పొలం ముడుల్లో నీరు నిలిచింది. నూతన రహదారి పనులు కొనసాగుతుండడంతో వర్షం నీరు నిలిచి వాహనాదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

వ్యవసాయ భూమిని అమ్ముకున్నారని.. వాటర్‌ట్యాంక్ ఎక్కిన దంపతులు

వాటర్ ట్యాంకు ఎక్కిన దంపతులు

రామారెడ్డి, మే 22: తమ తల్లిదండ్రులు వ్యవసాయ భూమిని అమ్ముకున్నారని, ఆత్మహత్య చేసుకుంటామని ఓ కొడుకు, కోడలు వాటర్ ట్యాంక్ ఎక్కారు. ఈ ఘటన రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకున్నది. మండలకేంద్రానికి చెందిన లక్కాకుల గంట రాజు-నర్సవ్వ పెద్ద కుమారుడు లక్కాకుల శంకర్ అతడి భార్య అరుణ గురువారం మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ఎక్కారు. తన తల్లిదండ్రులు 10 గుంటల వ్యవసాయభూమిని తమకు తెలియకుండా అమ్ముకున్నారని, ఆత్మహత్య చేసుకుంటామంటూ 45 నిమిషాల పాటు అక్కడే ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు, కుటుంబీకులు అక్కడికి చేరుకొని సముదాయించారు. దీంతో వారు కిందికి దిగగా ప్రొబేషనరీ ఎస్సై నవీన్‌చంద్ర స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు.

జాగృతి రాష్ట్ర యూత్ కన్వీనర్‌కు సన్మానం

లింగంపేట/నాగిరెడ్డిపేట, మే 22 : తెలంగాణ రాష్ట్ర జాగృతి రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్‌కు బాల్య మిత్రులు సన్మానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు వరించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోకల సాయిరాం, చిత్రకారుడు ఖాసీం, మిత్రులు నాగరాజు, నటరాజ్, దేవేందర్, మల్లేశం, చంద్రబాబు, బాల్య మిత్రులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్‌పేట రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి వచ్చిన జాగృతి రాష్ట్ర యూత్ కన్వీనర్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్‌ను నాగిరెడ్డిపేట గ్రామ సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షుడు కలాలి యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి వంశీగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, యాదాగౌడ్, సాయాగౌడ్, మశ్చేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, శంకర్‌గౌడ్, హన్మాండ్లుగౌడ్, అనిల్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు

రహదారిపై ధాన్యం లారీ బోల్తా

నాగిరెడ్డిపేట, మే 22 : మండల కేంద్రం గోపాల్‌పేట సమీపంలో కోదండరామాలయం వద్ద రహదారిపై నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన ధాన్యం లారీ బోల్తా పడింది. నాగిరెడ్డిపేటలో మాల్తుమ్మెద సొసైటీ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం లోడ్‌తో కామారెడ్డి వైపు వెళ్తుండగా.. మార్గమధ్యలో అదుపు తప్పి రహదారి పక్కన బోల్తా పడింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కేంద్రాల వద్దకు లారీలు వెళ్లక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. లోడ్ చేసిన ధాన్యం లారీ బోల్తా పడడంతో సంబంధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛందంగా ఖాళీ చేయాలి

బిచ్కుంద, మే 22 : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో నిబంధనలకు విరుద్ధంగా కబ్జా చేసిన స్థలాన్ని స్వచ్ఛందగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని బాన్సువాడ ఆర్టీసీ డీఎం సరితాదేవి అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌ను గురువారం సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బస్టాండ్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ ఇంజినీర్ శ్రీకాంత్, అసిస్టెంట్ ఇంజినీర్ సూర్య, కంట్రోలర్ అప్ప తదితరులు ఉన్నారు.

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
HO: బెంగుళూరు
శాఖ కార్యాలయం: కామారెడ్డి (6159) శాఖ,

స్వాధీనతా ప్రకటన {సెక్షన్ 13(4)}
(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకమీదట సదరు చట్టంగా రిఫర్‌చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 13,70,350.22 (పదమూడు లక్షల డెబ్బై వేల మూడు వందల యాభై రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/ష్యూరిటీ/ యజమాని: **శ్రీ బాసం రామక్రిష్ణ తండ్రి బాసం చక్రపాణి మరియు గ్యారంటార్ శ్రీ పాల్తి వెంకటరాజు తండ్రి పాల్తి రఘుబాబు** వారిని కోరుతూ **07-03-2025** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

రుణగ్రహీత/ష్యూరిటీ/ఆస్